# యుద్ధం

—పంతుల జోగారావు

భూమి గుండ్రముగా ఉండను

అవును.

ఈ భూమి గుండ్రంగానే వుంది. దీని మీది మనుషులు గుండ్రంగా బ్రతికేయటానికే అలవాటు పడిపొయ్యారు.

మనుషులు.... మనుషులు.

ఎన్ని నిరోధ్లు వాడుతున్నా. ఎన్ని వేసెక్టమీలు జరుగుతున్నా. ఎందరెందరు ఛస్తున్నా, ఇంకెందరెందరు అన్యాయంగా చంపబడుతున్నా...మ ను ష లు...మను షులు.

గొడవ గొడవగా...భయం భయంగా ఆత్రుతగా కసిగా జాలి జాలిగా...మను షులు మనుషులు.

పరిగెడుతూ. పడిపోతూ, లేస్తూ,కూని రాగాలు తీస్తూ, నటిస్తూ. గుండ్రంగా దొర్లుతూ.

నవ్వుతూ.

ఏడుస్తూ.

రొప్పుతూ. రోజుతూ, మూలుగుతూ, ఈగల్ని తోలుకుంటూ, కసిగా రక్కు కుంటూ.

ఈ మనుషులు ఏ గోతిలోకి?

ఈ మనుషులు ఏ రొచ్చులోకి?

అవునవును.

ఈ మనుషులు రొచ్చులోకి పరిగెత్తి అలసిపోయి, ఆ దుర్గంధం భరించలేక పోతే బ్రతకలేక, బ్రతకలేక పోవటమన్న ఆలోచనని భరించలేక, అలవాటు పడి పోయి బ్రతుకీడుస్తూ, అవును సుమీ ఈడుస్తూనే.

ఆ వాసన మల్లెల సువానగా.

ఆ రొచ్చు ముత్యాల గచ్చులా.

అందులోనే.

ఉండిపోయి, ఉండిపోయేక. శక్తులు డిగి పోయేక, రక్తాలు పీల్చబడిపోయేక, హృదయాల మీది పెంకులు పగిలిపోయేక

కీళ్లసడలి పోయేక, దోచుకోబడ్డాక. **చెరచ** బడినాక. ఏడ్చే శక్తి లేక, ధైర్యం లేక, ఎదిరించే చేవలేక, చావలేక, తెలివి తేటలు లేక, నాయకత్వం లేక, పోరాటం మీద నమ్మకం లేక.

మనుషులు,..నునుషులు.

ఏమీ చెయ్యలేక...ఉత్తనే...ఉత్తుకుత్తునే గుండ్రంగా...గుండ్రంగా చుట్టుకుని, ముడుచుకుని కర్మ సిద్ధాంతాన్ని వల్లెవేస్తూ మట్టిలో కలసి పోతారు, ఆమన్ను ఈమన్ను.

అప్పుడు.

మనుషుల వేషాలు వేసుకున్న వాళ్ళు వీళ్ళ రక్తాలు పీలుస్తున్న వాళ్ళు, వాళ్ళ అజ్ఞానం మీద బ్రతుకు తున్నవాళ్లు, వీళ్ళ గుండెప్పు నాదుల మీద మేడలు కట్టుకుంటున్న వాళ్లు, వీళ్లు, బ్రతక్కపోతే తమ పని కాస్తా గోవిందా కొట్టేస్తుంది కనుక బ్రతికించు కోవటానికి తాపత్రయ పడేవాళ్ళు.

అధికారాన్ని హస్త గతం చేసుకున్న వాళ్ళు.

ఓ కన్నీటి బొట్టు.

ఓసానుభూతిపలుకు.

విడుస్తారు. పలుకుతారు. కనీసం **అలా నటిస్తారు.**

ఈ రొచ్చు భరించలేం, గుండ్రంగా బ్రతకటం కష్టమై నరాలు పీక్కుపోతూ ఉంటే, వివేక వంతమయిన చైతన్యంతో ఎవడయినా ఎదురొమ్మిచ్చి ప్రశ్నిస్తే.

చంకల్గుద్దుకుని మరీ షూట్ చేయిస్తారు, లేదా,

వాడ్ని రొచ్చులోనికి కుక్కటానికి శతధా ప్రయత్నాలు చేస్తారు. అందుకోసం ప్రభుత్వం మద్దతు వాళ్ళకుంది. పోలీసు వాళ్ళ చేతి రొట్టెల కోసం కక్కుర్తి పడుతుంది. చెరసాలలు ఉరికొయ్యలుసిద్ధంనే ఉంటాయి.

అందరూ కలిసి, గూండుపుతానీ చేసేసి వాడు ధర్మ పక్షాన నిలబడటాన్ని 'అలజడి' అని పిలిచి, ఆ విప్లవ కారుడ్ని దోపిడీ దొంగగా నిరూపించి వాడ్నణచి పారెయ్యాలని చూస్తారు.

ఒక విచారణ, తీర్పు లేకనే ఎదిరించిన వాడినల్లా కాలరాచి పారెయ్యటానికి అధికారం వాళ్ళకొక న్యాయాన్ని ప్రసాదించి పెట్టింది.

ఈ జిత్తులన్నీ వాళ్ళకీతెల్సు.

(ఆ జిత్తులేవీ తాము తిరగబడితే పన్చెయ్యవని ఈ గుండ్రంగా బ్రతికేస్తున్న మనుషుల కెప్పుడవ గాహనవుతుంది?)

ఈ గుండ్రంగా బ్రతికెసే వాళ్ళలో ఇంకోరకం వాళ్ళున్నారు. **తెలివైన** వాళ్ళు. తమ బ్రతుకులింత అధ్వాన్నంగా

ఏడవటానిక్కారణం ఎవరిగున్న వాళ్ళు రేపొద్దున్న అట్టడుగు తరగతి మండి పోయి, అగ్ని పర్వతాలు బ్రద్దలై పోయి. ప్రభంజనంలా పోరాటం చెలరేగుతే కాని ముందుకి రానివాళ్లు. ఆగామి వానవ సజ్జ కలా నవ్య సమాజ ప్రాంగణంలో ఎదురు తెన్నులు కాస్తున్నదని వాళ్ళకు తెలుసు; ఆ దివ్య స్వప్నం నిజమవటానికి ఎలాంటి కృషి చెయ్యాలో కూడా వీళ్ళకు తెలుసు; మంచికీ చెడుకీ, భుజబలానికి. అధికారా నికీ, మానవతకూ జరిగే ఆ సంగ్రామంలో తాము గైకొనవలసిన పాత్ర ప్రాముఖ్యత కూడా వీళ్ళకు తెలుసు.

కాని.

ఒక భయం.

ఒక స్వార్థం.

ఒక శుష్క వేదాంతం...వీళ్ళని అణగ ద్రొక్కేస్తుంది. అందువల్ల,వీళ్ళు కూడా గుండ్రంగా బతికేయటానికే ఇష్ట పడుతున్నారు.

మొత్తం మీద మనుషులు గుండ్రంగా బ్రతికేస్తున్నారు.

పరిధి.

గుండ్రంగా...గాను గెద్దెలు గుండ్రం గా...,ఓ పరిధిలో; ఆ పరిధిదాటి..,ఆ గడపదాటి వాళ్ళు రావటానికి వీల్లేదుగాక వీల్లేదు.

వస్తే.

గొప్ప గొప్ప వాళ్ళు కరిచేగల్రు.

వీలు చూసుకుని.

వాళ్ళ కుక్కలచేత చెరిపించీగల్రు.

అందుచేత వాళ్లు తిరగబడటమే కాదు కాదు, కనీసం వీళ్ళు ఆలోచించటం కూడా వాళ్ళకిష్టం ఉండదు.

పెద్ద యంత్రం ఉంది.

అందులో ఎన్నో చక్రాలు చిన్నవీ... పెద్దవీ.

అన్నీ.

ఆ మహాయంత్రాన్ని నడపటానికి, ఎవ రికో లాభాలు కుదవ బెట్టడానికి, తాము నిరంతరమూ అరిగిపోతూ.

గుండ్రంగా...గుండ్రంగా.

ఆ చక్ర భ్రమణం ఆగిపోతే? ఒక్క పిసరు యంత్రం నడవదు. ఆ గొప్ప గొప్ప వాళ్ళ గుండె కీళ్ళు మరి పని చెయ్యవు. అందుకని అవి ఆగటానికి వీల్లేదు.

అవి సమ్మెచేశాయా, వాట్ని లొంగ దీసుకుని, వాటి భరతం పట్టడానికి వాళ్ళ చేతుల్లో, వాళ్ళ అడుగులకి మడుగు లొత్తుతూ, వాళ్ళ డబ్బుకి దాసులై, వాళ్ళ హోదాలకి బానిసలై, కుక్కలై, పనిచేసే తొత్తులున్నారు.

ఈ యంత్రం సొంతం నటవటానికి

ఉపయోగపడే శక్తి. దానికి సంబంధించిన మెయిన్ వాళ్ళ చేతిలో వుంది.

కనుక.

వీళ్ళ బెదిరింపులకు లొంగిపోయి గుండ్రంగా తిరక్క తప్పటం లేదు.

ఆ బెదిరింపులు సూటిగా గుండెకి తగలి, పడిలిపోయ, ధైర్యం సడలిపోయి, మనుషుల వదలిపోయి.... గుండ్రంగా నేలమీదికి ఒరిగి పోతారు.

వీళ్ళకి ఒరిగి పోవటమే తప్ప, మరిగి పోవటం ఎప్పటికి చాతనవుతుందో ఏమో?

గుండ్రంగా ఆలోచిస్తూ.

గుండ్రంగా పనిచేస్తూ.

ఈ మనుషులు గుండ్రంగా బ్రతికేస్తూ.

తమ రక్తం ధారపోసి, తమ ఎముకలు పిండి కొట్టుకుని, తమ కుటుంబాల్ని బలిచేసి. తమ సంసారాలలో నిప్పులు పోసుకుని 'వాళ్ళ'ని నిలబెట్టి తాము కూలిపోయి అనామకంగా నేల కలసి పోతారు.

ఆ నేల ఈ నేల.

ఒక రామరాజు ఒక నేతాజీ పుట్టిన నేల,

కోటి కోటి రామ రాజులు, శత కోటి బోసు బాబులు పుట్టుకకు ఆయత్త పడుతున్న నేల.

ఈ నేల ఆ నేల!

ఇక మీద ఇక్కడ మనషులు గుండ్రంగా బ్రతికేస్తూ, గుండ్రంగా చచ్చిపోరు.

అలా కాకూడదు; కాదు కూడా!

ఈ మహాయంత్రాన్ని నడిపిస్తున్న గుండ్రంగా తిరిగే చక్రాలన్నీ శపిస్తాయి, ఎగురు తిరుతాయి. తమ శక్తిని చవి చూపిస్తాయి.

దేన్ని సాగ కొట్టాలన్నా, ఎర్రగా కణ కణ మండేలా కాల్చక తప్పదు.

ఈ పోరాటం నాతి దూరంలోనే ఉంది.

ఈ భూమి గుండ్రంగా తిరగదు.

అంటే.

ప్రళయం వస్తోంచి. సత్యం.

ధర్మ పక్షం జయించి, నిలచి.తక్కినదంతా నామ రూపాలు లేకుండా తుడిచి పెట్టుకుజపోతుంది.

ఎంత అందమైన సత్యం!

★